# ఒకనాటి నేస్తం

“నేనూ వస్తాను నాన్నా! అక్కయ్యగారి వూరూ—”

అప్పటికి అలా ఎన్నిసార్లు ఏడ్చానో! కాని, నాన్న ఓమారూ తీసుకు వెళ్లాడు కాదు అలాంటి నాన్న - ఆసారి ఎందుకో_?

అమ్మ “వాడు ఒకేతీరున ఏడుస్తున్నాడు అక్కయ్యగారి యింటికని-తీసుకుపో కూడదూ?_” అనడంతో సరే

“రేపువెళ్తానుగా ప్రయాణంకట్టి ఏడువకునూ!” అన్నాడు

ఇక ఆ రాత్రంతా నాకు నిద్రపట్టనే లేదు ‘పోయి రైలెక్కుతాను అక్కడ అక్కాయిగారి శీనాయీ, చీమిడిముక్కు సీతి వుంటారు బావయ్యతో సినిమాకి పోతాను డమడమాల బండీ కొంటాను

సర్దడంతో సరిపోయింది బులపాటంకొద్దీ, జారిపోయేలాగును పైకి లాక్కుంటూ నాన్నతోపాటు ఆరుమైళ్ళు నడిచి నడవడమేమిటి? ఓరకంగా పరుగెత్తి స్టేషన్‌కు వెళ్ళితే బండి కాస్తా అప్పుడే వెళ్ళిపోయిందట దానికంతా కారణం నేనే నంటూ నాలుగు తిట్టి, నాన్న అక్కడే ఓమూల నడుం వాల్చాడు సంచీ తలక్రింద పెట్టుకుని—

రైలుస్టేషనంటూ చూడ్డం నాకదే తొలిసారి ఆదుకాణాలు, తిన్నగా రూళ్ళు వేసినట్టుండి ఎండలో తళతళలాడే ఆ రైలుబద్దీలు, అంతా అదో గమ్మత్తుగా వుంది

‘వెనవది మావూరు ఏమీ లేవు కోమటి సాంబయ్య జంతికలు బుట్టలో పడేసి అమ్ముతాడు ఇక్కడ ఎంచక్కా బీరు

“అదేం కొళాయి తాగు”

“నీళ్లు ఎలా వస్తాయి?”

“ఎందుకు రావు?” నవ్వాడు “హాఁ! నేను రప్పిస్తానురా” ముడ్డి క్రింది మురికి పంచ చేత్తో పుచ్చుకుని ముందు నడిచాడు కొళాయి సీల త్రిప్పాడు


“వచ్చాయి చూచావా?” విజయగర్వంతో “ఊఁ-తాగు!” అన్నాడు ఎలా త్రాగాలో చారబట్టి చూపించాడు మధ్య మధ్య కొళాయి కట్టేస్తూ అందులో తనకున్న ప్రావీణ్యాన్నంతా ప్రదర్శించాడు

నాకదంతా చూస్తుంటే-నేను అతనికన్నా ఎంతో తక్కువ అనిపించింది ఒంటినిండా దుమ్ము ఎన్నాళ్లనుంచో కత్తిరింపు లేకుండా దుబ్బులా పెరిగిపోయిన రాగి జుత్తూ, చినిగి జీరండలైన పెద్ద చొక్కా, మీద అసహ్యమైన మర

## శ్రీ కనకల లక్ష్మీనారాయణరావు

శీనాయిలాంటి గుండీలలాగూ కుట్టిస్తుంది అక్కాయి కారులు బుర్రుబుర్రుమని యీ వూళ్ళో కుక్కల్లాగా తిరుగుతుంటాయి ’ యిలా ఆలోచనల్తో చూడని ప్రపంచాన్ని చూచిన ప్రపంచంలోంచి ఊహించడంలో ఉక్కిరిబిక్కిరౌతోంది బుర్ర మర్నాడు మధ్యాహ్నందాకా సర్దిందే

ఖరీదు రు 15/-లకు తగ్గింపబడినది



పోస్టేజి ప్యాకింగు రు 5/లు అదనం
కొత్త నాజూకు మాడల్ చాలకాలం వుండును
పొడిమిగలది చౌక
“కార్బైడ్ గాస్‌లైట్”
ప్రకాశవంతమైన వెలుతురునిచ్చును

ఈ తగ్గింపుధర 15 రోజులకు మాత్రమే

GLOBE WATCH CO
(A W) P Box 6843, Calcutta 7

వాల్లో పెట్టారు సాంబయ్య యిట్లాంటి బీరునా ఒక్కటి కొనుక్కోకూడదు? వాడేం కొంటాడు! వాళ్లబ్బాయికి యింత బెల్లం పిసరేనా పెట్టడు’ యిలా అనుకుంటూ ఒక్కోదానిముందే నిలబడి చూస్తున్నాను

అంతకు ముందున్న జనం కూడా—నెమ్మది నెమ్మదిగా పల్చబడుతున్నారు అప్పటికప్పుడే నాన్న “ఒరేయ్! ఎక్కడున్నావ్? యిలా వచ్చి కూచో” అని రెండుమార్లు కేకలేశాడు నిద్రపోతూనే—

దాహం వేస్తోంది “దాహం వేస్తోంది నాన్నా!” అంటే—“ఊఁ—” అని మూలిగాడే గాని నాన్న ఏమీ చెప్పలేదు ఇంకెవరేనా పెద్దవాళ్ళనడిగితే—‘ అడగడానికి భయం అడిగినా వాళ్లు ‘వెధవా! పోయి కూచో’ అంటారు నాన్నలాగే—పెద్దవాళ్ళంతా అంతే

ఎక్కడో ఆ చివరన చెట్టుకింద కూచుని గుప్పుగుప్పున పొగ వదుల్తున్నాడో గుంటడు వాణ్ణి అడిగితే ! వాడిదగ్గరికి వెళ్లాను ఎదురుగా నిలబడ్డాను ఏమని అడుగుదామా అని

“ఏమిటి” అన్నాడు అతను

“మంచినీళ్లు కావాలి”

కట్టోవున్న ఓ గుడ్డముక్కా, ఎముకలు పొడుచుకొస్తూ పరమ అసహ్యంగా వున్నాడు కాని వాడికెన్నో విషయాలు తెలుసు వాడి చూపు-యీ ప్రపంచాన్నే లెక్క చెయ్యనంత ధీమాగా వుంది యీ రైలు స్టేషనంతా తనదే అయినట్టుంటాడు చాలా విచిత్ర వ్యక్తి-

“ఏ వూరు మీది?” అడిగాడు

చెప్పాను

“ఎక్కడికెళ్తావు?” చెప్పాను

“ఐతే మీరు యిప్పుడెక్కడ బండి-ఎప్పుడో రాత్రికి వస్తుంది-”

“మరెలా_?”

“ఎలాగేమిటి? అంతే-”

స్టేషనంతా తిప్పాడు యిక్కడ టిక్కెట్లిస్తారన్నాడు యిదిగంటకొట్టేదన్నాడు ఇక్కడ యిది వంచితే అక్కడ చెక్క వంగుతుందన్నాడు ఇది సామాన్లు తూచేదన్నాడు “దీనిమీద కూచుందామా?” అన్నాడు

“నాన్న కోప్పడతాడు నాన్న దగ్గరే కూచుంటాను”

“సరే పద”అంటూ నావెంబడేవచ్చాడు నాన్నకి చాలా ఎడంగా పైగుడ్డ తీసి ముడ్డి క్రింద వేసుక్కూచున్నాడు ఎవరో

కాల్చి పారేసిన సిగరెట్టుముక్క తీసుకుని గుప్పు గుప్పున పొగవదల్తూ "రైలు యింజను ఇలాగే పొగ వదుల్తుంది" అన్నాడు

"ఎంగిలి సిగరెట్టు తాగుతావేం?"

"మంచి సిగరెట్టు కొనడానికి డబ్బు లేవే?" నిజమే సిగరెట్లు కొనడానికి నాన్నలు డబ్బు లియ్యరు పైగా కొడతారు

"ఆ సిగరెట్టు కాలవకపోతే యేం! సిగరెట్లు కాల్చిన వాళ్లని మా మేష్టారు కొడతాడు"

"కొడతాడూ ఆ పిలక పుచ్చుకుని ఇలా యీడ్చుకురా నేను వాడి ఎదటే కాలుస్తాను నన్ను కొట్టమను-"

"కొడితే-?"

"పిలక ఎగరగొడ్తాను తాను కాలవడూ యింతింత చుట్టలూ-"

"ఆ-ఆ-కాలుస్తాడు"

"మరింకెందుకూ పిల్లల్ని కొట్టడం"

"మీ నాన్న నిన్ను కొట్టడూ?"

నవ్వాడు "కొడతాడు కొడతాడు"

"మరి మీ నాన్నని తిరిగి కొట్టావా?"

"యిప్పుడా! ఎప్పుడో కొట్టాడు అక్కణ్ణించీ నేను వాడిదగ్గరకే పోలేదు"

"మరి నీ వెక్కడుంటావు"

"యిక్కడే"

"అన్నం?"

"యిక్కడే"

"ఎవరు పెడతారు?"

"ఎవరో-"

నాకిదంతా గమ్మత్తుగా వుంది "అమ్మ లేదూ?"

"అమ్మా? చచ్చిపోయింది"

"ఎందుకు చచ్చిపోయింది?"

అతను మాట్లాడలేదు కోపం వచ్చినట్టుంది అతని ముఖం చూస్తుంటే ఏదో బాధ పడుతున్నట్టుంది

కొంత సేపటికి "మీ నాన్న మంచి వాడేనా?" అడిగాడు నాకేం చెప్పాలో తోచలేదు

"నీకు డబ్బులూ అవీ యిస్తుంటాడా?"

"నాన్న యియ్యడు మారాం చేస్తే అమ్మ యిస్తుంది"

"నాన్న లంతా అంతే దొంగ వెధవలు"

"అమ్మ పావలా యిచ్చింది" అన్నాను జేబు చూపిస్తూ-

"ఐస్ ఫ్రూట్ ఎప్పుడన్నా తిన్నావూ? చాలా బాగుంటుంది కానీ కొకటి కొందామా?" అన్నాడు

నేనేమీ చెప్పక ముందే-"ఒరేయ్. ఐస్ ఫ్రూట్!" పిలిచాడు వాడు ఆగు-కున్నాడు రెండు తాను తీసుకున్నాడు. ఒకటి నాకిస్తూ "డబ్బులియ్యి" అన్నాడు.

'ఏమిటీ చొరవ?' అని లోపలే అనుకుంటూ యిచ్చేశాను

అతను రెండూ ఒకేసారి చప్పరిం చేస్తున్నాడు నాకు మాత్రం పళ్లన్నీ జివ్వున లాగుతున్నాయి చేతుల వెంట నీరు కారిపోతోంది

"నాకిది బాగాలేదు పారేస్తాను"

"మొదట్లో అంతేలే యిలా తే-" నా చేతిలోది లాక్కున్నాడు


'ఇదేమిటి? ఎంగిలి తింటాడు ఛీ!' అనిపించింది

"చేతులు కడుక్కో-కొత్తచొక్కాలు పాడైపోతాయి" అంటూ కొళ్లాయి దగ్గరికి ప్రయాణం కట్టాడు

అతడు నీళ్లు వదుల్తుంటే-కాళ్లూ చేతులూ కడిగాను ఆ ఆటలో చొక్కా సగం తడిసిపోయింది పోయి బెంచీ మీద కూర్చున్నాం

నాన్న "ఒరేయ్! ఎక్కడా?" అని కేకపెట్టాడు

"మీ నాన్న నిద్రపోతూనైనా-నిన్ను ఎక్కడా? అని కేక పెడ్తాడు. మా నాన్న!



అసలు నా వూసే లేదు" అన్నాడు చేతులు చొక్కాకి తుడుచుకుంటూ-

"ఏం? ఎందుకని?"

"అంతే- ఎప్పుడూ ఆకల్లో అమ్మ గొరాము యింట్లో పడి చస్తాడు గొంతు కోనా తాగడం, దాంతో సరసాలాడుతూ కూచోడం అమ్మ బ్రతిమ లుండగానూ అంతే-ఎప్పుడేనా అమ్మ కాళ్లా వేళ్లాబడి బ్రతిమాలాడితే తూలుతూ యింటికొచ్చేవాడు ఇక ఆ రోజల్లా అమ్మని బూతులు తియ్యడం, తన్నడం, అమ్మ దాచుకున్న డబ్బులన్నీ ఎత్తుకు పోవడం"

"అలాంటివాణ్ణి మీ అమ్మ ఎందుకు పిలుచుకొస్తుంది?!"

"ఏమో! దాని మొఖం తగలెయ్యా- కొన్నాళ్లు పిలుచుకురమ్మని నన్ను పంపేది ఆ రాత్రిళ్లు చీకట్లో దిక్కు దిక్కు మంటూ యీ చివరినుంచి ఆ చివరకు పోతే వాడు వస్తేనా!-పైగా యింటికి పొమ్మని కసిరే వాడు 'భయం' అంటే "ఎందుకొచ్చావ"ని కొట్టేవాడు.

"పాపం!"

"అదంతా చిన్నప్పుడులే తర్వాత ఏమయిందనుకున్నావ్ అమ్మకి ఓ ఆడపిల్ల పుట్టింది ఎంతచక్కగా ఎర్రగావుండేదనీ! కాని అమ్మకి రోగం వచ్చింది చెల్లాయి పుట్టిందగ్గర్నుంచీ అమ్మ పనిలోకి పోవడం లేదు ఇంట్లో ఏమీ లేవు నాకు ఆకలి మరి అమ్మేమో-పండుకుని లేవ లేదు అయ్యవుంటే ఆడు సంపాదన అంతా గొరమ్మయింటోనే ఖర్చుచేస్తూ-కూచునే వాడాయె-

"నాయనా! మీ అయ్య దగ్గరకి పో, తింటానికేమన్నా అడుగు" అని మూలిగేది అమ్మ రోగంలోనే నాకు పోవడానికిష్టం వుండేదికాదు కానా లోపల ఆకలి-అమ్మ కన్నీళ్లు చూడలేక పోయేవాడిని యింతా వస్తేవాడు పలకనేనా పలికేవాడుగాదు

చివరినాడు అమ్మ చచ్చిపోతానని గోల మొదలెట్టింది అయ్యని తీసుకొస్తే ఆడి మొగం చూచి చచ్చిపోద్దట చెల్లినీ నన్నూ ఆడికి వప్పగించి పోద్దట—''

''మరి తీసుకురాకపోయావూ?''

''పోయానుగా—పోతే, వాడు గొరాము ప్రక్కన పండుకుని పొంగ గారుస్తూ ముద్దులు పెట్టుకుంటున్నాడు యిదంతా చెప్పి ఏడిస్తే 'పోపోవోయ్' దొంగటక్కులన్నాడు నే నింకా గట్టిగా ఏడిస్తే గొరా మొచ్చి 'నాయింటో యేడవమాకమ'ని బైటికి నెట్టి తలుపేసింది"

"                "

"ఆ మర్నాడు అమ్మ చచ్చిపోయాక వచ్చాడు అమ్మ మురుక్కున్న కాడా, చేతుల్లో గొట్లా లాక్కుని వొళ్ళో దాచుకున్నాడు వాట్లా వీట్లా అడగమంటే అడిగాను 'అవి జాకియ్యమ'ని అందుకు నన్ను దావ చితగ్గొట్టి పోయి గొరాముయింట్లో దూరాడు ఆ తర్వాత రెండురోజులకి చెల్లాయీ చచ్చిపోయింది మా అయ్యమాత్రం రానే లేదు

"పాపం మరి నీకు అన్నమో "

"అదే. ఆ తర్వాత ౫, ౬ రోజుల పాటు ఆ చుట్టుపట్ల వాళ్లు యింత గంజి పోసేవాళ్ళు కాని వాళ్లుమాత్రం ఎన్నాళ్ళని పోస్తారు? అప్పట్లో అడుక్కోడం కూడా చాతయ్యేదికాదు అక్కడక్కడా తిరిగొచ్చి ఆ గుడిసెలోనే తొంగుంటూ వుండేవాణ్ణి

చివరకు ఓనాడు—మా అయ్య గుడిసె అమ్మివేశాడని ఆ కొన్నవాళ్లు వచ్చి అందులోనించికూడా నన్ను తోలేశారు అప్పట్నుంచీ ఇక్కడే—"

అమాంతంగా చెప్పడం ఆపివేసి ఆకాశంవంక చూస్తూ కూచున్నాడు మళ్లీ నావంక చూడకుండానే చెప్పటం మొదలెట్టాడు

"యీ రైళ్లలో ఎక్కుతుంటాను అడుక్కుంటుంటాను ఎవరేనా కరొక్కటిస్తుంటే టిక్కట్టు లేదని రెండు తన్నిదింపేస్తాడు మళ్ళీ యింకో పెట్టెలో ఎక్కుతాను అలాగా—"

"అడుక్కుంటే నీకు తిండికి సరిపోద్దా?"

(౩౨-వ పేజీ చూడండి)


## 15 సంవత్సరములకు పైబడి

I.T.L

## ఐ. టి. ఎల్. తయారీలు

వైద్యులచే వరుస తప్పక సలహా యివ్వబడుతున్నవి. నమ్మకానికి, గరిష్ఠ గుణానికి ఖ్యాతిగడించినవి.

1. షార్క్ ఎక్స్‌ట్రాక్ట్— కాడ్ లివర్ ఆయిల్ కలిపినది
2. గ్రైప్ సిరప్
3. ఫెరియాల్
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. విటామాల్ట్
10. [illegible] - కాడ్ లివర్ ఆయిల్

తయారుదారులు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

ఏకైక ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్.
పోస్ట్ బాక్స్ నెం. 68, మద్రాసు.

గత్తాలు పోతే పోయినై పథ్యాలుగణాలన్న మాటే కానీ ఏం వొస్తున్నాయి బావా ఈ రోజుల్లో ?

సూర : ఒసేవ్ చిట్టీ. అదేమిటే మనిషి కాళ్ళకట్టా చుట్టేసుకుంటావ్ ? లోపలికెళ్లి చెంబుతో నీళ్లు.. మరే మ ఇవ్వందుకింటావ్ ? అమ్మాయ్ ఇందిరా. ఇందూ అబ్బాయొచ్చాడు అబ్బాయే ? తొరగా కాసిని నీళ్లు తీసుకురా..

సీతా అది నీళ్లు తెస్తుంది సరేలే నువ్వు కూచోమని కొత్త మంచమన్నా వాల్చవేం ?

రాం నాకు మంచం వాల్చటమేమిటి బావా ? కొత్తవాణ్ణా ఏమన్నా ?

సూర ఇవిగో నాయనా నీళ్లు

సీతా కడుక్కోని ఈపై వుత్తరీయం కొట్టి తుడుచుకో...

చిట్టి బావా ! ఇందాక నేనూ వాళ్ళ సీతాం నేనూ చెమ్మచెక్కలాడాం బావా? అదే మరే నాతో ఆడలేక కళ్లుతిరిగి కింద పడింది బావా...

సీతా ఒసేయ్ కొత్త కాఫీ పెట్ట రాదూ...మరీ పడనబడి వొచ్చాడన్నట్లుంది ఈ బుట్టలు సర్ది పక్కగా—

రాం : సర్దుదువుగానివుందు అక్కయ్యా. ఇదుగో — ఈ చీర చూడు. నూటపాతిక అయింది నీలంరంగులో వున్నదిగానీ, ఇంగుడు బాగుండదని ఈ కాఫీకలర్ లో తీసుకొన్నాను. దీనిమీద ఈ ఆరుద్ర ఎరుపు బ్లౌజు

సీతా ఈ వుత్తరీయాలు పంచలేమిటి?

రాం. ఆc, కోటాలో చవగ్గావొస్తే నీకు వుంటైగదా అనుకొన్నాను, బావా. అబ్బే పదిమూరలున్నాయి. నీకు ఖచ్చితంగా సరిపోతయ్...

చిట్టి : ఆహాయ్ ఆహాయ్ నాకు పూల గౌనే నాకు పూలగౌనే...

రాం : నాకు చిన్నముద్దు పెడితే ఈ బూస్నలిస్తాను ఏది చిన్నముద్దు. "ప్చ" యబ్బే వుప్పగా వుందే, ముద్దు.

సూర : ఎందుకు నాయనా బోలెడు డబ్బు ఈ పాడుకాయల ఎదాన పోశావు? పుణ్యమా పురుషార్థమా ?

సీతా : అమ్మో నాముఖం మండిపోనూ ఇంకా నిలబడే వున్నావేం మూర్తీ కూర్చో- ముందు కూర్చో ఆc వాc వాc మూర్తి నువ్వు కూర్చో ఆ పంచెలు ఇలా ఇవ్వు ఆ కాయలు. ఇది చేబ్రోలు పుగాకా? అబ్బ చేబ్రోలు పుగాకు కాల్చి ఎంతకాలమయిందీ ?

సూర : ఉండు నాయనా ముందు కొత్త కాఫీ పెట్టివొస్తాను. ఇవన్నీ తరువాత సర్దుకోవచ్చు

సీతా : ఒసేయ్ అమ్మీ వొద్దులే, నేనే తీస్తానుండు. పట్టులో చుట్టకపోతే పొగాకు ఎండిపోతుంది.

రాం. చిట్టీ నీకు మంచి తాయం పెడతా. ఈ సంగతి చెప్పు. మీ ఇందు అక్కయ్యేదీ..

చిట్టి మరే మా అక్కయ్య ఇంటో వున్నదీ

రాం : రమ్మను ఈ చీర తీసుకెళ్ళమని చెప్పు. ఇటెక్కడికే ? బజారుకు పోతున్నావా? అక్కయ్యను పిలవమంటే ఇదేమిటి? ఒంటరిగా విడిచిపెట్టి తలోక దారినా వెళ్లారేం?. ఇదుగో ఎవరక్కడ? పలకరేం? ఎవరూ, ఈ చీకట్లో నుంచున్నదీ, "ఇందూ!"... నువ్వేనా ఎంత కాలానికి నిన్ను కలుసుకొన్నాను ఇందూ ఇక ఫరవాలేదు వంద రూపాయలు జీతమిస్తున్నారు ఇద్దరం సుఖంగా ఏదీ, అమ్మ దొంగా ఎంత గడుసుదానివే. ★

# ఒకనాటి నేస్తం

(10-వ పేజీ తరువాయి)

"అదోకటేనా ? ఇక్కడెవరన్నా వచ్చి దిగి అన్నాలువండుకుంటుంటారు వాళ్లకి అవీ యివీ చేసిపెడతాను వాళ్ళు ఓముద్ద పడేస్తారు. ఎవరికేనా మూటలు మోస్తాను వాళ్లు ఓ కానీనో, పరకో యిస్తారు మరీ కాకపోతే ఎవరో నిద్రపోయేవాళ్ళని చూస్తాను ఒకటో రెండో దొరుకుతాయి..."

"దొంగతనమే !"

"కాక మరేమిటి ?"

"పోలీసులు పట్టుకోరూ ?"

నవ్వాడు "ఏడ్చారు వాళ్ళకిమాత్రం తెలియదూ ఏ దొంగతనమూ చెయ్యకపోతే—ముష్టి అడుక్కునేవాళ్లు పోలీసులకెట్లా మామూళ్లిస్తారనీ—?"

"... .."

"అసలు పోలీసువాళ్లు మమ్మల్ని దొంగతనం చేస్తేనే పట్టుకుంటారనుకున్నావా ? యిక్కడేది పోయినా మమ్మల్నందర్నీ పట్టుకుని చావ చితగ్గొడ్తారు దొంగతనం చేసినా, చెయ్యకపోయినా తన్నులు తప్పవాయె. దొంగతనం చెయ్యకుండా కక్కుమాస్చుకోడమే తప్ప లాభం యేముంది? తినే దెబ్బలు తింటూ—"

"చాలా అన్యాయం"

"ఈ రాజ్యంలో యింతే. చేసుకునే వాడికి పని దొరకదూ "

"ఏం ?"

"ఏం ? యేమిటి ? యిక్కడ నేను మూటలు మోస్తాను కాని నాలాంటివాళ్ళు కావలసినంతమంది వున్నారు యిక మా కందరికీ రోజంతకూ తలకో రెండు మూటలు దొరకుతాయేమో! అంటే ఓ అణా గిడుతుందన్నమాట "

" "

"అందుకనే నేను రంగూన్ పోతాను. అక్కడ పని జేసుకుని బ్రతకొచ్చుట మన దేశంవాళ్ళకి తప్పకుండా పని దొరకొచ్చుట అక్కడికే పోతాను"

"మళ్ళీ రావూ ?"

"ఎందుకు రామూ ? మనకి అసలు స్వరాజ్యం వస్తాదట అది వచ్చాక వస్తాను. అప్పుడు యిక్కడే హాయిగా వుండొచ్చు"

"అదే మంచిపని "

"నిజంగా. వొట్టేసుకుని చెబుతున్నాను నిన్న మధ్యాన్నంనించీ కొళ్లాయి నీళ్ళూ యిందాకటి ఐస్ ఫ్రూట్లూ తప్ప మరేమీ దొరకనే లేదు "

నాకు జాలివేసింది "జంతికలు కొందామా ?" అన్నాను అనడమే ఆలస్యం. మూడు అణాల కానీ ముక్తసరిగా తినేశాడు. కాకికంపు కొళాయి నీళ్లు పట్టించి నిలబడ్డాడు.

"రంగూన్ నిజంగానే వెళ్తావా ?"

"ఎప్పుడోనా ? యిప్పుడే మీతో పాటే మీరెక్కే బండిలోనే విశాఖపట్నం వెళ్తాను అక్కడినించి ఓడెక్కి రంగూన్ పోతాను"

అని ధీమాగా నిలబడ్డాడు. నాకూ సర్దాగా నేవుంది.

"మళ్లీ మా స్వరాజ్యం వచ్చాక వస్తాను. యిక్కడే కనబడ్తాను కాకపోతే మీవూరొస్తాను"

మాతోపాటే బండి ఎక్కాడు. మేం మధ్యలో దిగిపోయాం అతను తిన్నగా వెళ్లిపోయాడు ఖచ్చితంగా రంగూన్ వెళ్తాడా కాదనడానికి వీల్లేదు అంత పట్టుదల గల మనిషి

ఇది పదేళ్ళక్రితం సంగతి మీలో కొందరైనా రంగూన్ వెళ్ళేవాళ్లుంటారు. అతను మీకక్కడ కనపడితే—యీమాట కాస్త అతని చెవినివెయ్యండి. మీకు పుణ్యముంటుంది.

★